నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 05 జనవరి 2024 www.navatelangana.com

మహిళా డిగ్రీ కళాశాలకు సావిత్రీబాయి పూలే పేరు పెట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళా డిగ్రీ కళాశాలకు సావిత్రీబాయి పూలే పేరు నామకరణ చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు, న్యాయవాది లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు, న్యాయవాది లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ పురుష సమానత్వం, స్త్రీ విద్య కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి అని అన్నారు. మహిళ విద్య కోసం 9 మంది బాలికలతో పాఠశాల ఏర్పాటు చేసి తమ స్నేహితురాలితో కలిసి విజయవంతంగా నిర్వహించారని, ఎంతోమంది బాలికలు విద్యను అభ్యసించడానికి మార్గదర్శకులు అయ్యారని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకురాలు స్వప్న, శిరీష, అర్చన, వందన, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ఫ్లెక్సీ రగడ

నవతెలంగాణ- కౌడిపల్లి



ప్రజాపాలన ఫ్లెక్సీలో ప్రధాని ఫొటోలేదని తహసీల్దార్, బీజేపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. మండలంలోని రాజపేట్, సలాబత్పూర్, సదాశివ పల్లి, వెల్మకన్నె గ్రామంలో గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. అధికారులను బిజెపి నాయకులు అడ్డుకున్నారు. ఫ్లెక్సీపై ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో లేదని మండిపడ్డారు. ఫ్లెక్సీలో ప్రధాని ఫొటో వేస్తేనే గ్రామసభ నిర్వహించాలని లేదంటే బహిష్కరిస్తామని వాగ్వాదానికి దిగారు. రెండు గంటల పాటు ఆందోళన చేశారు. దీంతోపాటు గ్రామ శివారులో మూడు ఎకరాల పొలం కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాగ్వాదానికి దిగారు. నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, పోలీసులు జోక్యం చేసుకొన్నారు. వారు తయారు చేసిన మోడీ ఫ్లెక్సీని పక్కనే ఏర్పాటు చేసి సభ కొనసాగించారు. సర్పంచ్ రాజేందర్, గ్రామస్తులు బిజెపి నాయకులు రాకేష్ తాసిల్దార్ ఆంజనేయులుతో వాగ్వాదానికి దిగి గ్రామసభను ఆడుకున్నారు. పక్కనే మోడీతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఏర్పాటు చేసి గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, సర్పంచులు శోభ నర్సింగ్ రావు, లింగం గౌడ్, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఇద్దరు వృద్ధుల నేత్రదానం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో గురువారం ఇద్దరు వృద్ధులు అకాల మరణం పొందారు. ఇద్దరు వృద్ధులు నేత్రదానం చేశారు. వాసన్ ఐ కేర్ హైదరాబాద్ బ్రాంచ్ గజ్వేల్ కంటి ఆసుపత్రి కిరణ్‌కు వారి నేత్రాలను అప్పగించారు. గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామానికి చెందిన చేన్న రాజయ్య(85), ఇదే మండలం దిలాల్పూర్ గ్రామానికి చెందిన మాసికంటి అంజయ్య (80) గురువారం అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న లైన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ నిర్వాహకులు ఇరువురు కుటుంబాలను సంప్రదించారు. దీంతో ఇరు కుటుంబాల సభ్యుల కోరిక మేరకు నేత్రదానం చేశారు. గజ్వేల్ పట్టణంలో వృద్ధుల నేత్రదానం నిర్ణయంపై ఆ కుటుంబాల సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, బొమ్మ రమణ మాట్లాడారు. నేత్రదానం చేయాలనేవారు క్లబ్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ కంగ్టి



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి గడపగడపకు సంక్షేమ పథకం బాధ్యతగా అందిస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం కంగ్టి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన ఉద్దేశమే ప్రజల వద్దకు ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలే కాకుండా ఇంకా ఏవైనా సమస్యలుంటే జనరల్ కౌంటర్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. అదేవిధంగా కంగ్టి నుండి సిద్దేశ్వర దేవస్థానం వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగీత వెంకటరెడ్డి, డి ఎల్ పి ఓ సంజీవరావు, ఎంపీడీవో ముజఫరోద్దీన్, తాసిల్దార్ విష్ణు సాగర్, డిప్యూటీ తాసిల్దార్ జాఫర్, మాజీ జెడ్పిటిసి సర్దార్, మాజీ ఎంపీపీ మనోహర్, మండల అధ్యక్షుడు మనోజ్ పాటిల్, కాలే రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోహనరాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



స్వర మీడియా మాటామంతి మోహనరాగం వెయ్యి ఎపిసోడ్ పూర్తి చేసిన సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమాన్ని బండారు రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లోక్‌సత్తాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర మీడియా మాటామంతి మోహనరాగం వెయ్యి ఎపిసోడ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. వీరు లింగవివక్ష, మూఢనమ్మకాల, మానవ హక్కుల ఉల్లంఘనపై నిన్ను ఎపిసోడ్లు తీశారన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి ఈ ఆత్మీయ సమ్మేళనానికి 250 మంది కవులు కళాకారులు విశ్లేషకులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో బి. నరసింగరావు, శంకర్ నారాయణ, అంజలి, ఆలూరి విజయలక్ష్మి, రాజేష్, బండారు రామ్మోహన్ రావు, బండారు రాంప్రసాదరావు, విశ్వేశ్వరరావు, కృష్ణనక్కిర్తి గోపాల్ పాల్గొన్నారు.

శాపంగా మారిన ఆధార్ అనుసంధానం

నవతెలంగాణ మర్కుక్



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆధార్ నంబరు అనుసంధానం శాపంగా మారిందని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాతూరు గ్రామంలో పని ప్రదే శంలో కూలీలతో శంకర్ సమావేశమయ్యారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. రెండుసార్లు ఫొటో పద్ధతి, ఆధార్ సీడింగ్, అలస్య పు వేతనాలు తదితర సమస్యలను కూలీలు వివరించారు. అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారా అని ఆరా తీశారు. డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులున్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో మెనూ ప్రకారం గుడ్లు చికెన్ మటన్ అందించాల్సిన కాంట్రాక్టర్లు చేతులు దులుపుకొన్నారని ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని విద్యాశాఖ ఎడి వెంకటేశ్వరెడ్డి కి ఎస్ ఎఫ్ ఐ బృందం వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ ,నాయకులు నవీన్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు ప్రజాపాలన



నవతెలంగాణ-బెజ్జంకి

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాల అందిచాలనే సదుద్దేశంతోనే ప్రజల చెంతకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని, కుటుంబాలన్నీ దరఖాస్తులు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుండారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే సత్యనారాయణ సర్పంచ్ శెట్టి లావణ్య, తహసీల్దార్ శ్యామ్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ముత్తన్నపేట గ్రామానికి చెందిన రేవోజు స్వరూప వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల ఎల్ఓసీ ఉప సర్పంచ్ సుధీర్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

అవిశ్వాసం పెట్టకముందే మున్సిపల్ చైర్మన్ రాజీనామా

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపల్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు గత కొద్ది రోజుల కిందట తనపై అవిశ్వాసం పెట్టాలని అవిశ్వాస నోటీసులు మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లకు అందజేశారని తెలిపారు. తనపై అవిశ్వాసం పెట్టకముందే స్వచ్ఛందంగా మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మురళీధర్ యాదవ్ తెలిపారు. ఈ రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ద్వారా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ పట్టణ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి మొదటినుంచి సర్పంచ్‌గా మున్సిపల్ కౌన్సిలర్‌గా చైర్మన్‌గా గెలిపిస్తూ వస్తున్నారని, ప్రజల మేలు మరవలేని దన్నారు. పదవి ఉన్నా లేకున్నా నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజల కోసం ఎప్పటికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ముఖ్యంగా అజయ్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తానని మురళి యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్ ,రాజేందర్, ఎరుకల యాదగిరి ,సురేష్ ,లతా రమేష్ యాదవ్, బిజెపి నాయకులు చిన్న రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సన్నాలు ప్రియం

- క్వింటాల్ ధర రూ.6 వేలపైనే
- తగ్గిన సాగు విస్తీర్ణం, దిగుబడులు
- దొడ్డురకం సాగువైపే రైతుల మొగ్గు
- ఏటేటా సన్నాలసాగు తగ్గడంతో బియ్యం ప్రియం

హోల్‌సేల్ మార్కెట్లో ఇష్టారాజ్యంగా అమ్మకాలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సన్న బియ్యం ధరలు మండిపోతున్నాయి. సన్నరకం వరి సాగు విస్తీర్ణం, దిగుబడులు తగ్గుతుండడంతో సన్నాలు మరింత ప్రియమవుతున్నాయి. మరోపక్క తుఫాన్ల ప్రభావంతో కూడా ఏపీ, తెలంగాణలో వరి పంటలకు నష్టమేర్పడింది. అకాల వర్షాల వల్ల కూడా సన్న ధాన్యం మరాడిస్తే తూక శాతం అధికంగా వస్తుంది. మరో పక్క చీడ పీడలాశించి దిగుబడులు తగ్గాయి. మూడు నాలుగు కారణాల వల్ల మార్కెట్లో సన్న బియ్యం అందుబాటులో లేకపోవడంతో ధరలు ఆమాంతం పెరుగుతున్నాయి. సామాన్య మధ్య తరగతి కుటుంబాలు బియ్యం ధరల పెరుగుదల వల్ల దొడ్డు బియ్యం వాడే పరిస్థితి ఏర్పడుతోంది. సన్న రకం ధాన్యం కొరత పేరిట మిల్లర్లు, వ్యాపారులు సైతం బియ్యం స్టాక్ నిల్వ ల్లేవనే నెపంతో ధరల్ని పెంచుతున్నారు. దీంతో హెూల్‌సేల్ మార్కెట్లో సన్న బియ్యం ధరలు పెరుగుతూ పోతున్నాయి.

దొడ్డురకం వరి సాగు పెరుగుదల

రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు పెరిగిన ప్రభావం ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ పడింది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ వరి సాగు గణనీయంగా పెరిగినప్పటికీ సన్న రకం బియ్యానికి మాత్రం కొరత తప్పట్లేదు. మూడు జిల్లాల్లోనూ సన్న రకం బియ్యం ధరలు మండిపడుతున్నాయి. ధాన్యాగారంగా పేరుగాంచిన ఉమ్మడి మెదక్ జిల్లాలో సైతం సన్న రకం బియ్యానికి కొరత ఏర్పడింది. ఇటీవల కాలంలో సాగునీటి వనరులు పెరిగాయి. కాళేశ్వరం ఇతర సాగునీటి ప్రాజెక్టులు, చెక్‌డ్యాంల నిర్మాణం వల్ల సాగునీటి లభ్యత పెరిగింది. పైగా వర్షాలు సంవృద్ధిగా కురుస్తుండడంతో వరి సాగుకు ఆటంకాల్లేకుండా పోయింది. ఖరీఫ్ సీజన్‌లో మెదక్ జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. సంగారెడ్డిలోనూ 3 లక్షల ఎకరాల వరకు వరి సాగైంది. సిద్దిపేట జిల్లాలో సైతం 3.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. మూడు జిల్లాల్లో కలిపి 10.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. యాసంగి సీజన్‌లోనూ అటుఇటుగా అంతే సాగయ్యే అవకాశముంది. అయితే వరి సాగు గణనీయంగా పెరిగినప్పటికీ సన్న రకం సాగు మాత్రం తగ్గిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలు పెట్టి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ధాన్యం తేమ లేకుంటే చాలు ఎలా ఉన్నా మద్దతు ధర వస్తుంది. అలాగే స్థానికంగా మిల్లుల సంఖ్య కూడా పెరగడంతో నేరుగా మిల్లుల్లోనూ అమ్ముకునేందకు వీలుంది. దీంతో రైతులు వరి సాగు వైపు మొగ్గుచూపుతన్నారు. అయితే వరి సాగులో ముఖ్యంగా దొడ్డు రకమే 90 శాతానికి పైగా సాగు చేస్తున్నార. 1010, 1001, 1961, ఐఆర్ 64 వంటి దొడ్డు రకాల్ని రైతులు సాగు చేస్తున్నారు. పంట సాగులో ఖర్చులు తక్కువగా అవుతాయి. చీడలు, పీడలు ఆశించవు, పైగా దిగుబడులు సైతం ఎకరాలకు 35 బస్తాల వరకు వస్తున్నాయి. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగానూ దొడ్డు రకం వరి సాగునే ఎక్కువ అవుతుంది. దీంతో ఆ దొడ్డు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లుల్లో మర ఆడించి కేంద్రానికి సీఎంఆర్ కింద బియ్యాన్ని ఇస్తుంది. లాభసాటిగానే కాకుండా సాగు తేలికపాటిగా ఉండడం, నష్టాల్లేకపోవడంతో దొడ్డు రకం వరి సాగు వైపే రైతులు మొగ్గుతుండడంతో సన్న రకాల సాగు తగ్గుతూ వస్తుంది.

తగ్గిన సన్న రకం వరిసాగు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సన్న రకాలైన ఆర్ఎన్ఆర్, సోనా మసూరి, బీపీటీ, ధనిష్క, జేజీఎల్ వంటి సన్న రకాల వరి సాగు నామమాత్రంగానే ఉంది. సన్న రకాల వరి సాగు చేయాలంటే పెట్టుబడులు అధికంగా వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. సన్న రకం ధాన్యం పంట కాలం ఆరు నెలలుపైగానే పడుతుంది. దీంతో రెండో పంట యాసంగి పంటకు ఆలస్యమవుతుంది. అదే విధంగా సన్న రకాల వరి పైర్లకు అధికంగా చీడలు, పీడలు ఆశిస్తాయి. పైర్లకు రోగాలు రావడంతో రెండు మూడుసార్లు మందుల్ని పిచికారి చేయాలి. దీంతో దొడ్డు రకం వరి సాగుకు లేని ఖర్చులు సన్న రకాలకు అవుతాయంటున్నారు. అలాగే సన్న రకం వరి సాగు చేస్తే ఎకరాలకు 32 నుంచి 35 బస్తాల దిగుబడులు రావాల్సింది పోయి కేవలం 25 బస్తాల వరకే దిగుబడులు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. సన్న రకం ధాన్యాన్ని ఆరబోసి మిల్లుల్లో మర ఆడిస్తే నూక శాతం అధికంగా ఉంటుందని మిల్లర్లు అభిప్రాయ పడుతున్నారు. సన్న రకం పైర్లు కోత దశలో ఆకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసిపోవడం, రంగు మారడం వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు. ఇలాంటి కారణాల చేత రైతులు సన్నన వరి సాగు చేయట్లేదని అధికారులు చెబుతున్నారు. గతంలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసే రైతులు సగం వరకు సన్న రకం పండించేది. అందులో తమ కుటుంబ అవసరాలకు పోగా మిగిలినవి అమ్ముకునేది. ఇప్పుడు రైతులు సైతం తమ అవసరాల కోసం కూడా సన్న రకాలు పండించని పరిస్థితి నెలకొంది.

బయటి నుంచి తగ్గిన సన్న బియ్యం

సన్న రకాలైన ఆర్ఎన్ఆర్, బీపీటీ, సోనా మసూరి, జేజీఎల్ వంటి బియ్యం ఇతర ప్రాంతాల నుంచి రావాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, కర్నూల్, తెలంగాణలోని మిర్యాలగూడ, కోదాడ ప్రాంతాల్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని మిల్లర్లు మరాడించి బియ్యాన్ని మార్కెట్‌ల్లో అమ్ముతారు. అక్కడి నుంచే ఉమ్మడి మెదక్ జిల్లాలోని దుకాణాలకు సన్న బియ్యం వచ్చేది. తుఫాన్ల వల్ల ఏపీ, ఇతర ప్రాంతాల్లోనూ సన్న రకం వరి పైర్లు దెబ్బతిన్నాయి. దీంతో అక్కడి నుంచి ప్రస్తుత సీజన్‌లో సన్న రకం బియ్యం ఆశించిన మేరకు రావడంలేదని జిల్లాల్లోని వ్యాపారులు చెబుతున్నారు. బియ్యం కొరత ఉండడంతో మార్కెట్‌లో వ్యాపారులు ధరల్ని ఇష్టమొచ్చినట్లు పెంచి విక్రయిస్తున్నారు. బయటి నుంచి బియ్యం రావట్లేదనే నెపంతో స్థానికంగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మర ఆడించిన మిల్లర్లు బియ్యం కొరతగా చూపి ధరలు పెంచి అమ్ముతున్నారు.



మండిపడుతున్న సన్నాల ధరలు

సన్న బియ్యం ధరలు మండిపడుతున్నాయి. మెదక్, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల్లోనూ మార్కెట్లో సన్న బియ్యం ధరలు రోజు రోజుకూ పెగుతుండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. జైశ్రీకారం స్టీమ్ రైతు ధరలైతే ఆకాశానంటాయి. క్వింటాల్ ధర రూ.6,800 ఉండగా హెూల్‌సేల్ మార్కెట్లో రూ.7,300 నుంచి రూ.7,500 వరకు విక్రయిస్తున్నారు. ఇదే రకంలో పాత బియ్యం క్వింటాల్ ధర రూ.6,900 ఉండగా హెూల్‌సేల్ మార్కెట్‌లో రూ.7,800 వరకు పలుకుతుంది. కొత్త ఎహెచ్ఎంటీ బియ్యం ధర రూ.6,500 ఉంది. హెూల్‌సేల్ మార్కెట్‌లో రూ.6,800 నుంచి 7 వేల వరకు పలుకుతున్నాయి. బీపీటీ బియ్యం సైతం రూ.5500 నుంచి రూ.6,200 వరకు అమ్ముతున్నారు. బీపీటీ కొత్త బియ్యం కూడా రూ.5,600 వరకు ధరలు పలుకుతున్నాయి.

తల్లడిల్లుతున్న సామాన్యులు

సన్న బియ్యం ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు తల్లడిల్లుతున్నారు. నెలవారీగా బియ్యం కొనుగోలు చేసే కుటుంబాలు పెరిగిన ధరల వల్ల సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతోనే పూట నెట్టుకురావాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు కూలీలు పేర్కొంటున్నారు. తల్లిదండ్రుల ఏదో ఒక రకం బియ్యం వండుకున్నా సరిపోతుంది కానీ..? పిల్లలు దొడ్డు రకం బియ్యం బువ్వ తినలేకపోతన్నారని రాజేష్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ రకం సన్న బియ్యం 25 కిలోల బియ్యం బస్తా ధర రూ.1600కు పైనే అమ్ముతున్నారు. అంటే క్వింటాల్‌కు రూ.6400 అవుతుందని అతను పేర్కొన్నాడు. దొడ్డు బియ్యాన్నే సన్న బియ్యంగా మార్చి పలువురు మిల్లర్లు మార్కెట్‌లో బ్రాండెడ్ బియ్యంగా ప్యాకింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారంటున్నారు. అధిక ధర పెట్టి కొనుగోలు చేసిన బియ్యం తీసుకెళ్లి వండుకుంటే అన్నం ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం ధరల్ని అరికట్టి సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. సన్న బియ్యం కొరత పేరుతో గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు సరఫరా చేసే సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేయట్లేదంటున్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సజావుగా జరగాలి

- దరఖాస్తుల కొరత రావొద్దు
- ఈ నెల 16 వరకు దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలి
- బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరిస్తున్న అభయహస్తం దరఖాస్తుల మొత్తం డేటా ఎంట్రీ ఈనెల 16 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. అనంతరం ప్రజాపాలన నిర్వహణ, దరఖాస్తుల డేటా ఎంట్రీపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో రానున్న రెండు రోజులు ప్రజాపాలన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహిస్తూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎక్కడా దరఖాస్తుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అదనంగా దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండలం, మున్సిపల్‌వారీగా, టీంవారీగా నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. టీం పరిధిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎంతమంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు కావాలన్న దానిపై ముందస్తు ప్రణాళికతో ఆపరేటర్లను గుర్తించాలని సూచించారు. మండల రెవెన్యూ అధికారులు, అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్ల పర్యవేక్షణలో డేటా ఎంట్రీ చేపట్టాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు మిస్ కావొద్దని, ఆధార్ రేషన్ కార్డ్ నంబర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేసేలా చూడాలని తెలిపారు. టీంవారీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆర్డర్స్ ఇవ్వాలని సూచించారు. మండల స్థాయిలో ఉన్న డాటా ఎంట్రీ ఆపరేటర్లందరి సేవలను వినియోగించుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు జిల్లా స్థాయిలో డేటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రేపు (5న) శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకు ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. అనంతరం పలువురు ఎంపీడీవోలు, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ల ను డాటా ఎంట్రీ చేస్తూ దరఖాస్తుల స్వీకరణ ప్రాపర్ గా జరిగేలా ఏ విధంగా ప్లాన్ చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

నవతెలంగాణ హవేలీ ఘనపూర్



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ శాసన సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని హవేలీఘనపూర్ మండలం బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాలలో కొనసాగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ, ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గత నెల 28 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఇంకనూ మిగిలి ఉన్న అర్హులైన కుటుంబాలు ఈ నెల 6 తేదీ వరకు కొనసాగే ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు అందించాలని సూచించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందించటడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తప్పనిసరిగా లబ్ది చేకూరుస్తుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం కింద ఐదు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 5 లక్షలను రూ.పది లక్షలకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్ పి మహేందర్,జిల్లా మైనింగ్, జియాలజీ శాఖ సహాయ సంచాలకులు జయరాజ్, పి డి . ఎస్ సి కార్పొరేషన్ అధికారిణి విజయలక్ష్మి ,ఆర్ డి ఓ అంబదాస్ రాజేశ్వర్ , తహసీల్దార్ నారాయణ బూరుగుపల్లి ఎంపిటిసి అర్చన శ్రీనివాస్, సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరశురాం గౌడ్, మంజుల, డాక్టర్ రాములు, సిద్ధగిరి గౌడ్, సాయిలు, బాల పోచయ్య, వెంకట్ పాల్గొన్నారు.

మా వార్డుకు సీసీ రోడ్డు వేయరా?

- ప్రజ్ఞాపూర్ 3 వార్డులో రోడ్డుకు అడ్డుగా రాళ్లు పెట్టిన వార్డుప్రజలు
- సీసీ రోడ్డు మంజూరు చేయాలని నిరసన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



అంగట్లోలో అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని అన్న చందంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి తయారయింది. ఇటీవల ప్రభుత్వం మార్పుతో అభివృద్ధి కుటుపడిందనేన చెప్పొచ్చు. ఇందుకు నిదర్శనం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో తమకు సీసీరోడ్డు నిర్మించాలని కోరుతూ వార్డు ప్రజలు గురువారం నిరసనకు దిగారు. సీసీ రోడ్డు నిర్మించే వరకు గల్లీ నుండి ఎవరూ వెళ్లొద్దని రోడ్డుకు అడ్డంగా రాళ్లు పేర్చారు. అక్కడినుంచి వాహనాలను వెళ్లనివ్వలేదు. అండర్ డ్రైనేజీ పనులు చేసి సీసీ రోడ్డు ఎక్కడికక్కడ తవ్వి అలాగే వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని సంవత్సరం నుండి మొరపెట్టుకున్నా పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిఏళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందన్నారు. నిధులు నియామకాలు అంటూ కాలయాపన చేశారే తప్ప సామాన్య ప్రజల కనీస అవసరాలను తీర్చలేకపోయారన్నారు. ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి నుంచి గజ్వేల్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ అధికంగా ఉన్నప్పుడు ఈ గల్లీ నుండే ఎక్కువ వాహనాలు వెళ్తాయి. నిత్యం ఎంతో రద్దీగా ఉండే పెద్ద బజార్ సీసీ రోడ్డు నిర్మాణానికి నోచుకోకుండా పోయిందని అన్నారు. ప్రతి ఆదివారం ఇక్కడ కూరగాయల మార్కెట్ అవుతుందని తెలిపారు. మార్కెట్ ఆదివారం జరిగి, సోమవారం ఉదయం వేస్టేజ్ కుప్పలు తిప్పలుగా ఇక్కడే పడి ఉంటుంది. వర్షాకాలంలో మాత్రం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అండర్ డ్రైనేజీలో ఇష్టం వచ్చినట్లు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు ఎక్కడికక్కడ వదిలేయడంతో సీసీ రోడ్డు గుంతలమయంగా మారిందన్నారు. గుంతలలో వర్షపు నీరు నిలువ ఉండి వేస్టేజ్ కూరగాయలు అందులో కుళ్లి దుర్వాసన వెదజల్లుతున్నాయని తెలిపారు. ఎన్నోమార్లు కాలనీవాసులు అధికారుల చుట్టూ తిరిగినా... నిర్మాణం చేపడతామంటూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి వెంటనే సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.

వార్డు అభివృద్ధి ధ్యేయం



ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వార్డు అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్నాం. మూడోవార్డులో రెండు సంవత్సరాల క్రితమే మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డితో శంకుస్థాపన చేశాం. నిధులు మంజూరైనా టెండర్లలో జాప్యం జరిగి నిర్మాణానికి అడ్డంకిగా మారింది. విషయంపై గడ అధికారి ముత్యం రెడ్డికి వార్డు ప్రజలతో కలిసి వినతిపత్రం అందించాను. పెద్ద బజార్ సీసీ రోడ్డు నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరాం. టెండర్లు పిలవగానే నిర్మాణం చేపడతామని గడ అధికారి హామీ ఇచ్చారు. ప్రజలు సంయమనం పాటిస్తే అభివృద్ధి జరుగుతుంది.

- మార్కంటి వరలక్ష్మి కనకయ్య, వార్డు కౌన్సిలర్

సమానత్వ సాధనే సావిత్రీబాయి పూలే లక్ష్యం

ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ సెమినార్‌లో అతిమేల మాణిక్

నవ తెలంగాణ నారాయణఖేడ్ రూరల్



అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే సావిత్రీబాయి పూలే లక్ష్యమని, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా నారాయణఖేడ్‌లోని కాలేజ్ హాస్టల్‌లో 'సావిత్రిబాయి పూలే జీవితం-సామాజిక న్యాయం' అనే అంశంపై గురువారం ఎస్ఎఫ్ఐ నారాయణఖేడ్ డివిజన్ ఇంచార్జ్ సతీష్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా చదువు సంపదలను మెజారిటీ ప్రజలకు నిషేధించడంతోనే నేటికీ దేశం సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదన్నారు. నాడు మనుస్మృతి మెజారిటీ ప్రజలకు చదువులు నిషేధిస్తే నేటి పాలకులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను నెలకొల్పి కొనగలిగిన కొందరికే ఉన్నత విద్యను అందిస్తున్నారని విమర్శించారు. చదువు ఉపాధిని నిర్దేశించే విధంగా పాలించే వారికి విజ్ఞత ఉండాలన్నారు. మత విద్వేషాలు ఉద్రిక్తలను రెచ్చగొట్టడం తప్ప మెజారిటీ ప్రజలను అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి లేదన్నారు సావిత్రీబాయి పూలే జీవితం నేటితరం ఎంతో నేర్చుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సావిత్రీబాయి పూలే ఆశయాలను సమాధి చేస్తోందన్నారు. విద్యారంగానికి స్థూల జాతీయ ఉత్పత్తిలో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణులు పేర్కొన్నప్పటికీ కేవలం 2 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని విమర్శించారు. విద్యారంగాన్ని కాషాయీకరణ మత చాందస విద్వేష భావాలను రెచ్చగొట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సావిత్రీబాయి పూలే ఆశయాలు సాధించాలంటే కామన్ స్కూల్ విధానం రావాలన్నారు. అందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందాలన్నారు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నారాయణఖేడ్ డివిజన్ ఇంచార్జ్ సతీష్ నాయకులు పవన్ సమతా సైనిక్ దళ్ నాయకులు రాజకుమార్ సంజీవ్ మహిళా సంఘం నాయకులు ప్రశాంతి, తబిత కెవిపిఎస్ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌లో అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో 'పర్యావరణ, సమాజం, పరిపాలనలో (ఈఎస్జీ) సమకాలీన సనుస్యలు' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును వచ్చేనెల 16-17 తేదీలలో నిర్వహించనున్నట్టు గురువారం వెల్లడించారు. ఈఎస్ ప్రాముఖ్యత, పర్యావరణం, సమాజం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి అవగాహన పెంచడం ఈ సదస్సు లక్ష్యంగా పేర్కొ న్నారు. ఈఎస్‌జీలోని తాజా ధోరణులు, ఉత్తమ విధానాల గురించి పరిశ్రమ నాయకులు, పరిశోధకులు, విధాన రూపకర్తల నుంచి తెలుసుకునే ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ విధా నాలు, నిబంధనలు, కార్పొరేట్ పద్ధతు లు, పెట్టుబడి వ్యూహాలు, వాటాదా రులకు అనుగుణంగా ఈఎస్‌కి సంబం ధించిన అనేక విస్తృత అంశాలను ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. ఈఎసీ విధానాలను అమ లు చేయడంలో సవాళ్లు, అవకాశాలతో పాటు సాంకేతికత పాత్ర, ఈఎస్జీ విధానాలు, నిబంధనలలో అభివృద్ధి చెందుతున్న ధోరణుల గురించి ప్రధాన వక్తలు చర్చిస్తారని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనేవారు విస్తృత చర్చలలో పాల్గొనడంతో పాటు పరిశోధనా పత్రాలను కూడా సమర్పించవచ్చని, పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసిన పరిశోధక పత్రాలను 2024 జనవరి 20వ తేదీలోగా సమర్పించాలని స్పష్టీకరించారు. ఈ సదస్సులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు వచ్చేనెల 31లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికన గీతం హైదరాబాద్ ప్రాంగణంలో వసతిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పేర్ల నమోదు, పత్ర సమర్పణ, బస తదితర వివరాల కోసం డాక్టర్ జీ.ఆర్.కే.ప్రసాద్‌ను 95429 78515లో సంప్రదించాలని, guttinggitam.eduకు ఈమెయిల్ చేయాలని సూచించారు.



ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు: యూటీఎఫ్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ప్రాథమిక ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాల కోసం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదని టీఎస్ యూటీఎఫ్ మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కేలుత్ హరిసింగ్, పుప్పాల రాజు మాట్లాడుతూ నారాయణఖేడ్, నిజాంపేట్ రెండు మండలాల ప్రాథమిక ఉపాధ్యాయులను కాంప్లెక్స్ సమావేశాలకు మూడు(నిజాంపేట్, సంజీవరావుపేట్, హనుమంతరావుపేట్) మూడు (నారాయణఖేడ్, అబ్బెంద, చాప్ట) క్లబ్బు చేసి నిర్వహించడానికి అధికారులు చేసిన ఏకపక్ష నిర్ణయం సరికాదన్నారు. ఏకాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అదే కాంప్లెక్స్‌లో జరిగే సమావేశాలకు హాజరైతే కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మానిటరింగ్ అబ్జర్వేషన్స్, సూచనలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అన్ని కాంప్లెక్స్‌లలో కూడా దాదాపు సమానమైన ఉపాధ్యాయులే ఉన్నారని, ఉపాధ్యాయులతో అనవసర దూర ప్రయాణం చేయించే ఈ అసంబద్ధమైన సర్దుబాటును ఉపసంహరించుకోవాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

సంగారెడ్డి

శుక్రవారం | 05 జనవరి 2024 | www.navatelangana.com

ప్రజాపాలనలో మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 14,15,16 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు కవితా శ్రీనివాస్ రెడ్డి,16వ వార్డ్ కౌన్సిలర్ సునిత,కో ఆప్షన్ సభ్యులు యునుస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, మోహన్ రెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్, సత్యనారాయణ, మహేష్,వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా దుకాణాల సముదాయం

- రూ.10 కోట్లతో భవన నిర్మాణం
- మలమూత్రాలను నిలయంగా మారిన భవనం
- మళ్లీ రోడ్డుపైనే కూరగాయల విక్రయాలు







నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం నడిబొట్టులో రూ.10 కోట్లు వెచ్చించి నిర్మించిన సమీకృత షాపింగ్ కాంప్లెక్స్ డ్రా పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ వాటిని వ్యాపారులకు కేటాయించలేదు. దీంతో దుకాణాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. ఇందులో సెల్లులార్‌లో కూరగాయలు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటి ద్వితీయ అంతస్తులలో 78 దుకాణాలను ఏర్పాటు చేశారు. అందులో ఇప్పటికే 39 దుకాణాలను వివిధ వ్యాపార సంస్థల వారు వేలం పాటల్లో దక్కించుకున్నారు. వీటికి నెలకు మున్సిపాలిటీకి ఐదు లక్షల రూపాయల అద్దె నిర్ణయమైంది. మొత్తం 78 దుకాణాలను మొత్తం కేటాయిస్తే నెలకు 10 లక్షల రూపాయల అద్దె వస్తుందని అధికారులు పేర్కొన్నారు. కూరగాయల విక్రయదారులకు సెల్లులార్‌ను కేటాయించినప్పటికీ అక్కడ సౌకర్యాలు లేవని ఎవరు కూడా విక్రయించకపోవడంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనం వృథాగా మారిపోయింది. కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వలేదని తెలిసింది. దీంతో షట్టర్ల తాళాలను అధికారులకు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్కు ఇంకా రూ.4.50 కోట్ల బిల్లులు ఇవ్వాల్సి ఉందని తెలిసింది. రోడ్డుపైనే కూరగాయలను వికరించడంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సామూహిక విక్రయ కేంద్రం నిర్మానుష్యంగా మారిపోయింది. భవనం ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కొందరు ఈ భవనంలో మలమూత్ర విసర్జన చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. మలమూత్రాలను విసర్జించడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాలను వ్యాపారులకు కేటాయిస్తే ప్రతి నెలా రూ.10 లక్షల అద్దె వస్తుందని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లినట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాపయ్య పార్థివదేహానికి నివాళి



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మీరాన్‌పేట గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి రవి తండ్రి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి పాపయ్య ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి పాపయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జడ్పి కో ఆప్షన్ అలి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, వార్డ్ సభ్యులు నాందేవ్, మాజీ వార్డు మెంబర్ ముప్పిడి సాయిలు, కుమ్మరి లక్ష్మయ్య, కుమ్మరి విట్టల్, నీరుడి ఇమ్మయ్య, కురుమ అంజయ్య, ప్రముఖ రిపోర్టర్ ప్రవీణ్, గ్రామస్తులు ఇసాక్, కుటుంబ సభ్యులు కిషన్, రవి, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాకోబు, తదితరులు పాల్గొన్నారు,

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఝరాసంగం

టీఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యామ్, మండల నోడల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విట్టల్, మల్లన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరేందర్, జిల్లా కార్యదర్శి జగన్మోహన్, సిరాజుద్దీన్, మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, కోశాధికారి ఎలమంద, యుటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, స్వర్ణలత, సరిత, బుచ్చయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రాజకీయాలకతీతంగా 6 గ్యారంటీల అమలు చేస్తామని ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం గంగపూర్, తుర్కపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి దరఖాస్తులను స్వీకరిసుందన్నారు. రాబోయే రోజులలో ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో పేదలకు సంబంధించిన ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని, రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజల పక్షాన, ప్రజల కోసం పని చేస్తుందన్నారు. చెప్పిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటామన్నారు. ప్రతిపక్షాలు ఆశ్చర్యపోయేలా చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, స్రవంతి పరమేష్ సర్పంచ్, రమేష్ చౌహన్ ఎంపీపీ తనయుడు, అశోక్ రెడ్డి ఎంపీటీసీ, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ మండలం నాయకులు దత్తు గౌడ్, దామన్న మాజీ ఎంపీటీసీ లు, వెంకన్న, రఘు నాథ్, శివ కుమార్ యూత్ మండలం నాయకులు , నగేష్ ఉపసర్పంచ్, రాములు వార్డ్ సభ్యులు, గాల్గొండ, జ్ఞానేశ్వర్ రెడ్డి, మల్లగొండ, రాజి రెడ్డి, నర్సింహా రెడ్డి, బ్రహ్మనాదం డీలర్‌లు గోపాల్, శంకర్ ముదిరాజ్ తాలూకా అధ్యక్షులు. నెహ్రూ నాయక్. శ్రీను నాయక్, పుడ్లిక్, నర్సింహా రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి, ప్రజలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ఎంఏ డైరీ ఆవిష్కరించిన డీఈఓ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సర్వ సభ సమావేశం సంగారెడ్డిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం నిర్వహించారు. టీఆర్ఎస్ఎంఏ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరై డైరీ ఆవిష్కరించారు. టీఆర్ఎస్ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ జనవరి 7న జరిగే అసోసియేషన్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి ఆర్ ఎస్ ఎం ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల లింగ గౌడ్, గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, అధ్యక్షులు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆంథోనీ రెడ్డి, జిల్లా కోశాధికారి నాగేశ్వం రావు, జిల్లాలోని వివిధ ప్రవేట్ పాఠశాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 14,15,16వ వార్డుల్లో గురువారం కౌన్సిలర్లు దుర్గేష్, లక్ష్మీ బాయి, సుమిత్ర సత్యం ఆధ్వర్యంలో ప్రజాపాలన నిర్వహించారు. వార్డు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కమిషనర్ తిరుపతి, ఎస్సై అరుణ్ కుమార్, కౌన్సిలర్లు యస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, కే . నాగరాజు, చందర్, హరికృష్ణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ గోపాల్ రావు, శరత్ బాబు, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, రవి, సోమప్ప, రాజశేఖర్, శ్రీను, యాదయ్య, మురళి, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఉద్యమకారులకు సముచిత స్థానం

- కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం నేడు కాంగ్రెస్ పార్టీతోనే పోరాటం చేసిన ఉద్యమకారులకు చివరికి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత న్యాయం కల్పిస్తున్నామని పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంద భాస్కర్ రెడ్డి గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు పత్రాన్ని సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. అనంతరం మండలంలోని దోమడుగులో ప్రజాపాలనకు కాటా శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఆరు గ్యారంటీలను అర్హులకు అందించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి జిన్నారంఎంపీపీ డి రవీందర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్,గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ గోకర్ జయశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి , మద్ది ప్రతాపరెడ్డి,ఎం నరేందర్ రెడ్డి, దోమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డిల, ఆకుల ఆంజనేయులు, రామా గౌడ్,కాల కంటి రాజిరెడ్డి, కవ్వం రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. మండలంలోని సిరిపురం తెల్లరాళ్ల తండా, సికింద్లపూర్ గ్రామాలలో నిర్వహిచిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనే యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజాపాలన కార్యక్ర మం ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీఓ సువర్ణ, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు చిలుముల సువాసి ని కిషన్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ హకీం మండల అధ్యక్షుడు కర్రే కృష్ణ ఆయా గ్రామాల సర్పంచులు కొన్యాల వెంకటేశం చార్ల లక్ష్మీ మామయ్య రవీందర్ నాయక్ అల్తాఫ్ గోపాల్ పెయింట్ పెంటయ్య వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ జన్మదిన వేడుకలను గురువారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, వివిధ కాలనీల వాసులు, ఎస్ ఎస్ జి యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి వైస్ చైర్మన్ నరసింహాగౌడ్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఫోన్ కాల్స్ ద్వారా నరసింహాగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో పలువురు నాయకులు అభిమానులు ఎస్ ఎస్ జి యువసేన సభ్యులు వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ ఉపాధ్యక్షులు వి రాములు



నవతెలంగాణ జహీరాబాద్

ప్రజల సౌకర్యార్థమే ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉపాధ్యక్షులు వి రాములు అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖుర్దిపాడ్, తుమకుంట గ్రామాలలో 6 గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు అవసరమన్న ఆరు గ్యారెంటీ పథకాలలో కూడా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల వద్దకు అధికారులను పంపించి వారి సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, నాయకులు ఇమం పటేల్, హన్మంత్రెడ్డి, దిలీప్, సుధాకర్, అధికారులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ టికెట్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికే ఇవ్వాలి



నవతెలంగాణ-హత్నూర

ప్రజల ఆధారభిమానాలు పొందిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికే మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలని హత్నూర మండలం మధుర సర్పంచ్ మాధవి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నవ తెలంగాణతో మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పోటీ చేసి మెజారిటీతో గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రజల మనిషి అని గుర్తు చేశారు. బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామన్నా హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికే మెదక్ ఎంపీ టికెట్ బీ-ఫామ్ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ అందజేయాలని కోరారు.

ప్రజాపాలనకు చిరునామా కాంగ్రెస్

- పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-జిన్నారం

కాంగ్రెస్‌ది ప్రజల ప్రభుత్వమని, ప్రజా పాలనకు చిరునామే కాంగ్రెస్ పార్టీ అని పటాన్ చెరువు నియోజకవర్గం ఆ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని కొడకంచి వావిలాల గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌనీ రవీందర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ లతో పాటు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల తాసిల్దార్ రవికుమార్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ రామరాజు, ఐకెపిసిసి సుజాత ప్రజా పాలన కార్యక్రమాలకు సంబంధించిన యంత్రాంగ బృందం ఆయా గ్రామాల సెక్రటరీలు పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే క్రిష్ణ, నర్సింగ్ రావు, ఎంపీటీసీలు జనాభాయి, ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, ఉప సర్పంచులు నవనీత రెడ్డి, రవి, అభిలాష్ గౌడ్, ఉమ్మడి జిన్నారం మండలం మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, నాగరాజు, వీరేందర్, హరిశంకర్, మల్లేష్, కరుణాకర్, సాయి, యూత్ కాంగ్రెస్ నరేందర్, రాజు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

మండలంలో గురువారం నాడు కొడకంచి వావిలాల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ బృందానికి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

వాగు కాల్వను పునరుద్ధరించిన అధికారులు



నవ తెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం సర్వే నం 252లో కొచ్చెరువు వాగు కాల్వలను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుని గురువారం పునరుద్ధరించినట్లు జిన్నారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. అక్కమ్మ చెరువులోకి వెళ్లే వాగును ఆక్రమిస్తున్నారంటూ ఫిర్యాదుల నేపథ్యంలో తహసీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు ఆర్ ఐ తెలిపారు. ఆక్రమణ దారులు పైపులు వేసి పుడ్చివేసిన క్రమంలో వాటిని తొలగించినట్లు చెప్పారు. అటవీ ప్రాంతం గుండా వచ్చే వరద నీరు అక్కమ్మ చెరువు లోకి చేరుతాయన్నారు. రవికుమార్ ఆదేశాల మేరకు ఆక్రమణదారుల నుంచి కొచెరువు ప్రాంతంలో గల అక్కమ్మ చెరువు వాగు కాలువలను రక్షించి పునరుద్ధరించినట్లు చెప్పారు.

దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం పరిశీలించారు. ఆరుగ్యారంటీ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లి గ్రామంలో అధికారులు చేపట్టారు. కాగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా దరఖాస్తుల స్వీకరణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తును అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వెంకట శైలేష్, తహశీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, సీఐ శ్రీధర్, కౌన్సిలర్ అరుణ వెంకట్‌గౌడ్, కమీషనర్ ఖాజామొయినొద్దీన్, ఎస్ఐ శివానందం, ఆర్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్ తెలిపారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచ్ శివకుమార్ సందర్శించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మార్టిన్ లూథర్, విద్యుత్ ఏఈ రాజ్ కుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ మనోహర్, నాయకులు మానయ్య తదితరులు ఉన్నారు.

వసతి గృహాల మెస్ బిల్లులను విడుదల చేయాలి

కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-మెదక్



సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పెండింగ్ మెస్ బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా రూ. 5,485 కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయని, దీని వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కూరగాయలు, నిత్యావసర ధరలు పెరగడంతో విద్యార్థులకు అరకొర కూరగాయలతో భోజనాలు పెడుతున్నారని వారు వాపోయారు. మెదక్ జిల్లాలో పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, అలాగే హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాక సర్పంచ్‌ల అవస్థలు

నిర్మాణాలు చేపట్టి నెలలు గడుస్తుంది
పోతారం సర్పంచ్ మాధవరెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి పనులను చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు బిల్లులు రాక తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నామని పోతారం సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో నిర్మించిన హెల్త్ సబ్‌సెంటర్‌ను నిర్మించి నెలల గడుస్తున్నా ఇప్పటి వరకు బిల్లులు రాలేదని ఆయన తెలిపారు. మండలంలోని పోతారం గ్రామంలో ప్రభుత్వం నుంచి రూ.20 లక్షలతో హెల్త్ సబ్‌సెంటర్ మంజూరైనట్టు తెలిపారు. కాగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తనకు తొందరగా పనులు పూర్తి చేయాలంటూ అధికారులు వత్తిడి తీసుకువచ్చినట్టు తెలిపారు. దాంతో హెల్త్ సబ్‌సెంటర్‌ను నిర్మించినట్టు తెలిపారు. పనులు పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్పంచ్‌ల ఇబ్బందులను గుర్తించి త్వరగా నిధులను మంజూరు చేసి బిల్లులు చెల్లించి న్యాయం చేయాలరి సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి కోరారు.

ఆరు గ్యారంటీలు అర్హులందరికి అందాలి

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవడానికి ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ పథకాలు అర్హులైన వారిందరికి అందాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి స్థానిక సర్పంచ్, మండల అధికారులతో కలిసి ప్రభుత్వం ఆరు పథకాల గురించి వివరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అధికారులు దరఖాస్తుఫారాలను పరిశీలించి ప్రజలు అందజేసే దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు, నిరుపేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు అందరికి అందేవిధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు అనధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-హవెలిఘనపూర్



హవేలి ఘనపూర్ మండల పరిధిలోని బురుగుపల్లికి చెందిన పొట్టేళ్ల సత్తమ్మ (62) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్‌కు ఈ విషయం తెలియజేయగా, గురువారం మృతురాలి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ముత్తాయి పల్లి గ్రామానికి చెందిన వృద్దుడు తుడుం గట్టయ్య (70) అనారోగ్యంతో మృతి చెందగా, మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ. 5 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల సిద్దగిరి గౌడ్, వార్డ్ సభ్యుడు లెంక రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా చింతల సాయిలు అరికెల బాలరాజ్, పద్మారావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే అన్ని వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ-నంగునూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనతోనే అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. మండలం లోని వెంకటాపూర్, రాంపూర్, నర్మట, ఖానాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ చెలికాని యాదగిరి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, జంగిటి శ్రీనివాస్, బోడిగే శ్రీనివాస్ గౌడ్, ఎనగందుల అశోక్ కుమార్, జాప తిరుపతి, బండి రాజేష్, మోతకాని కనకయ్య, రోహిత్ రెడ్డి, తిరుపతి, బాలరాజ్, దేవులపల్లి చింటూ, ఘనపురం రమేష్, మోత్కురు ప్రవీణ్, అనుముల జైపాల్ రెడ్డి, పెర్క నవీన్, గుండెల్లి యాదమల్లు, పాకాల శ్రీనివాస్, పర్శరాములు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రతి ఒక్కరికి న్యాయం

నవతెలంగాణ-అక్కన్నపేట



గ్రామ గ్రామాన జరుగుతున్న అభయహస్తం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. గురువారం అక్కన్నపేట మండలంలోని నందారం, కపూర్నాయక్ తండా, ధర్మారం, మసిరెడ్డి తండా గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్వీకరిస్తున్న అభయహస్తం దరఖాస్తు ప్రక్రియను జిల్లా స్పెషల్ ఆఫీసర్ సరోజా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అమలుపరిచేందుకు ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియలను అక్కన్నపేట మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుగూర్తి బాలరాజు, మాజీ ఎంపీటీసీ, పార్టీ సీనియర్ నాయకులు బానోతు భాస్కర్ నాయక్, దరావత్ తిరుపతి నాయక్, పెరుక ఎలీష్, అనిల్ నాయక్, తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీఓ కవికుమార్, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు లింగాల ఎల్లయ్య, సంతోష్ నాయక్, కార్యదర్శులు స్వాతి, అశోక్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరెంటోళ్ల కష్టాలు వర్ణాతీతం

- ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతకడం
- దినదినం ప్రాణ సంకటం
- ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలువదు



నవతెలంగాణ-నిజాంపేట

ఏ ప్రభుత్వాలు వచ్చినా కరెంటోల్ల కష్టాలు తప్పడం లేదంటూ కాంట్రాక్టు కరెంటు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎవరి ఇండ్లలోకాని, బావిల వద్ద గాని కరెంటు లేకుంటే గుర్తుకు వచ్చేది విద్యుత్ ఉద్యోగులే. అటువంటి ఉద్యోగులు పొట్ట కూటి కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్నామంటున్నారు. ఉదయం మొదలుకొని రాత్రి వరకు పనిచేస్తూ ఉంటే ఇంటికి తిరిగి వెళ్లే వరకు నమ్మకం లేదు. వర్షంలో కరెంటు పోయిన వర్షంలోనే కనెక్షన్లు ఇవ్వాలి. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు వేయాలి, ప్రాణంతో వస్తాడా శవంతో వస్తాడో తెలియని పరిస్థితి. వర్షాకాలంలో స్తంభాలెక్కి కరెంటు వైరు కలెక్షన్లు ఇవ్వాలంటే ఉరుము మెరుపులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. ఉరుములు మెరుపుల వలన కరెంటు సప్లై అయితది. లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, విలేజ్ హెల్పర్‌లు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని జీవిస్తుంటారు. కరెంట్ షాక్‌లతో ఎంతోమంది మృత్యువాత పడ్డారు, వారి కుటుంబాలు ఎన్నో కష్టాలు అనుభవిస్తుయి. పర్మనెంట్ అవుతుందేమోనన్న ఆశతో పనిచేస్తుంటారు. కానీ వాళ్ల సర్వీసు కాంట్రాక్టు ఉద్యోగంతోనే గడిచిపోతుంది. విద్యుత్ ఉద్యోగుల కష్టాలను గుర్తించి ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వేడుకుంటున్నారు.





కరెంటు ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయిన నస్కల్ గ్రామానికి చెందిన ఆర్టిజన్ కార్మికుడు రవి

ఉద్యమకారులకు ప్రాధాన్యతనివ్వడం అభినందనీయం

- కేసులున్న వారితో పాటు ఉద్యమంలో పాల్గొన్న వారికీ న్యాయం చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుడు మాలోతు మాంగ్యానాయక్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తగిన ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ వంటి మామిడి మార్కెట్ డైరెక్టర్ మాలోతు మాంగ్యానాయక్ పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యమంలో పాల్గొని కేసులలో లేని వారిని కూడా గుర్తించి వారికి కూడా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్టు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా మండలంలోని కూచారం గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో తనపై ఉన్న కేసులకు సంబంధించిన పోలీస్ ఎఫ్ఐఆర్‌తో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనలాగా తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పాల్గొన్నారని కొందరు పోలీస్ కేసుల్లో లేకుండా జాగ్రత్తలు పడ్డారన్నారు. అలాంటి వారిని కూడా గుర్తించి న్యాయం చేయాలన్నారు. చాలా వరకు నిరుపేదలే ఉన్నారని వారికి కూడా ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ పథకాలను అందించి వారిని ఆదుకోవాలని మంగ్యానాయక్ కోరారు.

షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన పందిరి రుక్మయ్య ఇల్లు రాత్రి దాదాపు రెండు గంటల ప్రాంతంలో షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైనట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్ తెలిపారు . ఆర్ఐ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రుక్మయ్య తన కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఆసుపత్రిలో చూపెట్టుకోవడానికి వెళ్లారు. బుధవారం రాత్రి షాట్ సర్క్యూట్ జరిగి ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. దాదాపు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఫ్రిడ్జ్, టీవీ, టేకుతో చేసిన ఫర్నిచర్ మొదలగు వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. దగ్ధమైన ఇంటి పంచనామాను పై అధికారులకు పంపించడం జరిగిందని ఆర్ఐ గంగాధర్ గౌడ్ తెలిపారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్

నవతెలంగాణ-కౌడిపల్లి



పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వండి విద్యార్థులకు పెట్టాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆదేశించారు. మండలంలోని రాజిపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు సకాలంలో అన్నం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన అన్నం పెడుతున్నారా లేదా అన్న విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో 110 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతుండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో ఉపాధ్యాయులు లేక మిగతా సబ్జెక్టుల బోధన లేక నష్టపోతున్నామని డీఈఓకు విద్యార్థులు తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయులను పాఠశాలకు నియమిస్తే విద్యార్థులు నష్టపోకుండా ఉంటారని , వెంటనే సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులను నియమించాలని అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులు డీఈఓను కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇలా విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. డీఈవో మాట్లాడుతూ తక్షణమే అవసరమైన ఉపాధ్యాయులను పాఠశాలకు పంపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మోడీ లక్ష్యం

మోడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
బీజేపీ మండల అధ్యక్షుడు చంది నరసింహులు

నవతెలంగాణ-వెల్దుర్తి



బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే భారత ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చంది నరసింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో స్థానిక సర్పంచ్ ఆముద భాగ్యలక్ష్మి జిల్లా కార్యవర్గ సభ్యుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. భారతప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. వీటిపై గ్రామీణ స్థాయిలో చాలామందికి అవగాహన లేకపోవడం వలన లబ్ధి చేకూరడం లేదని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సురక్ష బీమా ఆయుష్మాన్ భారత్ ఉజ్వల సుకన్య సమృద్ధి యోజన వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రైస్ మిల్ వ్యాపారి శ్రీధర్ గుప్తా ఆస్తులు జప్తు

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణానికి చెందిన రైస్ మిల్ వ్యాపారి పైడి శ్రీధర్ గుప్తా ఆస్తులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ అధికారులు జప్తు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను తహసీల్దార్ కమలాద్రి వివరించారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రైస్ మిల్ వ్యాపారి పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లైకి బాకీ పడ్డ రూ.47,17,36,860 బకాయిలను ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో శ్రీధర్ గుప్త కు పలుమార్లు నోటీసులు జారీచేసినా ఆయన స్పందించలేదన్నారు. దీంతో అతనిపై ఉన్నతాధికారులు ఆర్ఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ యాక్ట్‌లో భాగంగా శ్రీధర్ గుప్తకు చెందిన సొంత ఆస్తులు స్థిర, చర ఆస్తులను రికవరీ చేయాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం పోలీసుల సహకారంతో తమ సిబ్బందితో కలిసి శ్రీధర్ గుప్తా ఇంటికి వెళ్లి ఇంటి ముందు ఉన్న రెండు కార్లతోపాటు ఇంట్లో ఉన్న టీవీ రెండు ఏసీలను స్వాధీనపరచుకొని జప్తు చేయడం జరిగిందన్నారు. వీటిని పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు . మిగతా ఆస్తులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జప్తు చేస్తామని తహసీల్దార్ కమలాద్రి తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

డీసీసీబి మేనేజర్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మహిళా సంఘాలు బ్యాంకుల ద్వార తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీసీసీబి బ్రాంచ్ మేనేజర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాళ్ళకల్ డీసీసీబీలో సీబిఆర్ఎం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా సంఘాలు రుణాలను తీసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల మహిళలు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెంది సకాలంలో రుణాలను చెల్లించి బ్యాంకుకు సహకరించాలని సూచించారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

హాజరైన అడిసినల్ డీఆర్‌డీఓ కౌసల్య దేవి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో వారం రోజులుగా చేపట్టిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సంవత్సర కాలం పనులపై రూ.3,15,15,604లకు సంబంధించిన పనుల వివరాలను చదివి వినిపించారు. ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్, నర్సరీ, ఫామ్ పండు పనుల తీరును వివరించారు. గ్రామాలలో రికార్డుల వివరాల నమోదు జాప్యంపై రూ.6000ల పెనాల్టీ, మండలం మొత్తంగా రూ. 3,100ల రికవరీకి అడిసినల్ డిఆర్‌డిఓ కౌసల్య దేవి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి ఓబులేష్, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీవో పద్మ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, పరుశు రాం, పంచాయతీ కార్యదర్శులు ఎల్లయ్య, రాకేష్, శారద, కల్పన, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పృథ్వి, రాజమ్మ హారిక, రాజమ్మ, వనిత ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ డివిజన్ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. కాశీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి చెరుకు భాస్కర్, ఉపాధ్యక్షులు భుంపల్లి రాజు, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఏ. నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, ట్రెజరర్ మంగమ్మ జాయింట్ సెక్రటరీలు ఎస్.సురేష్ కుమార్, డి. నాగరాజ్, ప్రభాకర్, ముఖ్య సలహాదారు శ్రీనివాస్, ఎస్ మల్లేశంలు పాల్గొన్నారు.

మహిళల రక్షణ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థినీ, విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై ఎస్ఐ రామ్మోహన్ అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ని వికాస్ హైస్కూల్ లో గురువారం విద్యార్థు లతో ఎస్ఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పోక్సో చట్టం, బాల్య వివాహాల, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ షీటీమ్ ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గుర్చి అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బాల బాలికల రక్షణ, మహిళల రక్షణ గురించి ఇలాంటి కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామన్నారు. మహిళలు, బాలికల రక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామన్నారు. స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో మహిళలు ఎవరైనా మానసికంగా, శారీరకంగా, గృహహింసకు గురైతే వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి భార్య భర్తకు, పిల్లలకు రెండు మూడు సార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. షీటీమ్స్ పోలీసులు మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నా యన్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపుల కు గురిచేసినా, మానసికంగా, శారీరకంగా హింసించినా, సోషల్ మీడియాలో ఫోటోలను మార్ఫి వేధింపులకు గురిచేసినా వారి వివరాలను షీటీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతో ఆకతాయిలను పట్టు కొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలు, పట్టణాలలో ఇండ్లలో బహిరంగ ప్రదేశాలలో మహిళలు వేధింపులకు గురి అయితే వెంటనే సమాచా రం అందించాలని సూచించారు. స్కూల్లో, కాలేజీలలో, అమ్మాయిలను ఎవరైనా వేధిం పులకు గురిచేసినట్లయితే వెంటనే సమాచా రం అందించాలని సూచించారు. విద్యార్థి దశలో ఉన్నతంగా చదువుకొని మంచి ఉద్యో గాలు సాధించాలని సూచించారు. విద్యార్థి నీలు స్కూల్‌లో చదువుకునే సమయంలో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా చదువుకోవాలన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోస పోవద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఎలియాస్, అధ్యాపకులు, సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్



గురుకులాల్లో 2024 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ పి. వరలక్ష్మి పేర్కొన్నారు. మెదక్ 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. జనవరి 6లోగా దరఖాస్తులను ఆన్లైన్‌లో సమర్పించాలని, ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 11న నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొల్చారం : మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం పొందేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ బీసీ, జనరల్ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి తెలిపారు. ఆన్లైన్ ద్వారా జనవరి 6వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఉమ్మడి పరీక్ష నిర్వహించి ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న జరుగుతుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.

వధువుకు పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ఏనుగంటి సిద్ధరాములు లక్ష్మి కుమార్తె కల్పన వివాహానికి ఎంఎస్ఎస్ఓ సభ్యులు గుమ్ముల అజయ్ ఆధ్వర్యంలో గురువారం పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ప్రయోజనాల నిమిత్తం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్గనైజేషన్ ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరు మైనంపల్లి హనుమంతరావుకు, ఎంఎస్-ఎస్ఓ వ్యవస్థాపకుడు మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అందే స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, మ్యదరి నర్సింలు, చాకలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో నైపుణ్యం పెంచేందుకే సంబరాలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకమైన పండగ సంక్రాంతిని తెలియజేసేలా విద్యార్థులకు ప్రతి అంశంపై నైపుణ్యం పెంచేందుకు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు అల్ఫోర్స్ పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో సంక్రాంతి ముందస్తు పండుగ సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు, విద్యార్థులు కోలాటాలు, గంగిరెద్దుల విన్యాసాలు, విద్యార్థుల ఆటలు పాటలతో పాఠశాలలో సందడి చేశారు.

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- సిద్దిపేట

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రతి అర్హునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిప్యూటీ సీఎం సూచించారని తెలిపారు. ఆరు గ్యారంటీలపై ప్రజల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. 6 గ్యారంటీలలో అమలులో భాగంగా ఇప్పటికే రెండు పథకాలు అందజేసినట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలు పారదర్శకంగా వారి సమస్యలను విన్నవించేందుకు కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిని హామీ నిలబెట్టుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కిరాని సీసీరోడ్లు, వరద కాల్వలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పెండింగ్ ప్రతిపాదనల అంశం తెరపైకి వస్తోంది. సీసీ రోడ్ల కోసం గతంలో రూ.120కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు కేవలం రూ.22.87కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. వరద కాల్వల నిర్మాణం కోసం నీటిపారుదల శాఖ ప్రతిపాదించిన రూ.15కోట్ల వ్యవహారం కూడా కొలిక్కి రాలేదు. ఇవే కాదు మరెన్నో అంశాల్లో ముందడుగు పడటం లేదు. ఇదిలా ఉండగా కొత్తగా ఏర్పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విడుదలైన నిధులను ఇప్పుడే మంజూరు చేయవద్దని ఆదేశించినట్లు తెలుస్తుంది. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు సక్రమంగా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. 20వార్డుల్లో చాలావరకు కాలనీల్లో రోడ్లు గుంతలమయంగా మారాయి. ఏడాదిన్నర క్రితం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 80 కిలోమీటర్ల పొడవున సీసీ రోడ్లకు రూ.120 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించారు. కేవలం రూ.22.87కోట్లు మాత్రమే ప్రభుత్వం విడదల చేసింది. దీంతో పనులు ముందు కు సాగడంలేదు. వరద కాల్వల ప్రతిపాదన సైతం మున్సిపాలిటీ



పరిధిలో వరద కాల్వల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఏళ్లతరబడి అతీగతీ లేకుండా పోయింది.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజ్ఞాపూర్ రహదారి ఏటా



వానాకాలంలో వరద ముప్పు తప్పడం లేదు. ప్రధానంగా ప్రజ్ఞాపూర్ ఊరచెరువు మత్తడి దుంకితే...ఆ నీరు వెళ్లడానికి అవసరమైన నాలాల వ్యవస్థ లేదు. నిజానికి ఈ వరద నీరు నాలాల ద్వారా రాజిరెడ్డిపల్లి కుంటలోకి అక్కడి నుంచి క్యాసారం చెరువులోకి వెళ్లాల్సి ఉంటుంది. కానీ నీరు వెళ్లే మార్గం లేక అక్కడి నుంచి ఇళ్ల మధ్య నుంచే వరద నీరు కొట్టుకువస్తోంది. ఇదే నీరు పార్థివేశ్వరస్వామి ఆలయం ఆర్చి వద్ద రోడ్డు పైకి వచ్చి జలమయంగా మారుతోంది. వర్షా కాలంలో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అండర్ డ్రైనేజీ గుండా వరద నీరు వేళ్లే విధంగా ప్రత్యేక నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం రూ. 12. 8కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అదేవిధంగా ఎర్రకుంట



నుంచి పాండవుల చెరువు ఫీడర్ చానెల్ నిర్మాణానికి మరో రూ.2కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రెండు ప్రతిపాదనలకు ఆమోదం వస్తేనే పట్టణంలో వరద ముప్పుకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. కానీ ప్రతిపాదనలకు ఏళ్ల తరబడి మోక్షం లేకపోవడం వల్ల ఏటా వరద కష్టాలు పరిపాటిగా మారాయి. దీంతోపాటుగా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో రూ.49కోట్లతో చేపట్టాల్సిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల ప్రతిపాదన ముందుకుసాగడం లేదు. పనుల్లోనూ నిర్లక్ష్యం మున్సిపాలిటీ పరిధిలో సుందరీకరించాలనుకున్న ఆరు జంక్షన్లలో కేవలం అంబేద్కర్ చౌరస్తా, తూప్రాన్ రోడ్డు వై జంక్షన్, ముట్రాజ్పల్లి వద్ద మాత్రమే పనులు పూర్తి చేశారు. జాలిగామ బైపాస్ చౌరస్తా, ఇందిరాపార్కు చౌరస్తా, ఐటీసీ వద్ద చేప ట్టాల్సిన పనులపై రెండేళ్లుగా నిర్లక్ష్యం నెలకొంది. రాజకీయ కారణాలతో ఈ పరిస్థితి నెలకొన్నదనే విమర్శలున్నాయి. కాగా పెండింగ్ ప్రతిపాదనలకు సంబంధించి కొత్త ప్రభుత్వం స్పందనపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. నిధులు విడుదల చేసి ఇబ్బందులు తీరుస్తారనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇటీవల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకుపోయి పెండింగ్ పనులను పరిశీలించారు. పరిష్కారానికి కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవులపల్లి రాజు



నవతెలంగాణ-నంగునూరు

యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవులపల్లి రాజును నియమించారు. నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామక పత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పనిని గుర్తించి తనకు ఈ అవకాశాన్ని కల్పించిన దేవులపల్లి యాదగిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పెట శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాగు శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనరాజు నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద అయోధ్య ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహెూత్సవాన్ని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం మంగళవాయిద్యాలతో అయోధ్య అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండారి రాములు, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలన్నీ దరఖాస్తులు చేసుకోవాలి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో కుటుంబాలన్నీ దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ దమ్మని రాము సూచించారు. గురువారం మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి రాఘవ రెడ్డి, సర్పంచ్ దారం లక్ష్మీ, వైస్ ఎంపీపీ చెలుకల సభితతో కలిసి ఎంపీడీఓ దమ్మని రాము, ప్రారంభించారు. అయా శాఖల అధికారులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

బీఆర్ఎస్ వ్యతిరేకులపై కఠిన చర్యలు తప్పవు

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకులపై చర్యలు తప్పవని, మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ఉండదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్ రావు అడుగుజాడలల్లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు ఐ క్యంగా ఉన్నారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మాణం ఉండబోదన్నారు. నూతన చట్టాల ప్రకారం నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఆస్కారం లేదన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు నిర్ణయాన్ని పట్టణ కౌన్సిలర్లు శిరసావహిస్తారన్నారు. పట్టణంలో వినిపిస్తున్న అవిశ్వాస తీర్మాన వార్తలు కేవలం కల్పితాలు మాత్రమేనని, అలాంటి ఆలోచన కౌన్సిలర్లకు లేదన్నారు. అందరం కలిసిక ట్టుగా ఉండటం మూలం గానే సిద్దిపేటకు అనేక రకాల అవార్డు లు వచ్చాయన్నారు. అవిశ్వాస తీర్మానానికి ఎవరైనా సిద్ధపడితే విరమించుకోవాలని, ఎంత మంది కౌన్సిలర్లు తమ వెంట ఉన్నారో తెలుసుకోవాలని సూచించారు. పట్టణంలో మీరు కౌన్సిలర్ గా గెలవడానికి ముఖ్య కారకుడు, పెద్దదిక్కు హరీశ్ రావేనన్నారు. ఆయనను కాదని మీరు ఏమి చేయగలరని ప్రశ్నించారు. ఎవరైనా వ్యతిరేక చర్యలు చేపడితే పార్టీపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



హుస్నాబాద్ ఆర్టీసీలో వన భోజన మహెూత్సవాలు

- డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పుడూ వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారనే ఉద్దేశ్యంతో గురువారం ఆర్టీసీ ఉద్యోగులకు వన భోజన కార్యక్రమం నిర్వహించినట్లు డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రెండు విడతలుగా ఈ వనభోజనాలు కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మొదటి విడతలో భాగంగా డిపోలో ఉద్యోగులు అందరూ ఆట పాటలతో చాలా సరదాగా గడిపినట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు నవంబర్, డిసెంబర్ మాసంలో వారి విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబర్చిన వారికి బెస్ట్ ఈ పీకే, బెస్ట్ కేఎంపిఎల్ అవార్డ్ లు



ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్రీధర్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ నర్సయ్య, సమ్యూల్, అకౌంట్స్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్యారెంటీలను అమలు చేస్తాం

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మమ్మద్ ఇక్బాల్ ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సభల్లో ఏఐసీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. మాట తప్పే ప్రభుత్వం కాదని



పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుండి తీసుకుంటున్న విజ్ఞప్తులు అమలు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీలు అందే విధంగా చూస్తోందన్నారు. 100 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి పేదల పక్షాన అభిమానం ఉందని, వారి కష్టసుఖాలు సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి తెలుసన్నారు. ఏఐసీసీ పెద్దల ఆదేశాల మేరకే ఆరు గ్యారెంటీలను తెలంగాణలో అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందే విధంగా చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలా మాట ఇచ్చి వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, పార్లమెంటు ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధమవుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కైవాసం చేసుకుంటామని అన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మమ్మద్ ఇక్బాల్, సాజిద్ బేగ్, మల్లారెడ్డి, మునగారి రాజు, ఫారుక్ జానీ, టిల్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన పూజల హరికృష్ణ



నవ తెలంగాణ - సిద్దిపేట

సెక్రటేరియట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖని మర్యాద పూర్వకంగా కలిసినట్లు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిలాల్లోని పరిస్థితిలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం చెప్పటిన ఆరు పథకాలను అర్హులకు అందే విధంగా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

కొన్నే తిరుమలయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు మృతుడి కుటుంబానికి 50 కేజీల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మచ్చ గణేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గడ్డం కనకయ్య, నాయకులు మచ్చ నరసయ్య, మచ్చ బాబు, తుర్కపల్లి అరుణ్, మచ్చ చంద్రయ్య, మచ్చ యాదయ్య, గడ్డం ప్రణయ్, డప్పు చక్రి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ- మర్కుక్

నెల రోజుల వ్యవధిలోనే ఆరు గ్యారెంటీ అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం హర్షించదగ్గ విషయమని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు గుర్రాల నర్సింలు అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఓరుగబెట్టిందేమీ లేదన్నారు. ఆరు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేసి తీరుతారని తెలిపారు. మండలంలో ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని ప్రజాపాలన తీసుకొచ్చారని చెప్పారు. ప్రజా పాలనతోనే ఇంద్రమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే మహిళలకు బస్సు ప్రయాణం కొనసాగుతోందని, మిగతా ఐదు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరించడం కాంగ్రెస్ ప్రభుత్వం దార్శనికతకు నిదర్శనమన్నారు. అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నిరుపేద వధువులకు పుస్తె మట్టెల బహుకరణ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన బీనబోయిన కొత్త గొల్ల రాజవ్వ-పోచయ్యల కూతురు మానసకు, మగ్దుంపూర్ గ్రామ నిరుపేద కుటుంబనికి చెందిన జాప సరళ-రాములు కూతురు మహేశ్వరీల వివాహానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్వంత డబ్బులతో పుస్తె మట్టెలను నూతన వధువులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ చెలికాని యాదగిరి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, జంగిటి శ్రీనివాస్, జాప తిరుపతి, దేవులపల్లి చింటూ, పాకాల శ్రీనివాస్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సైనికునికి ఘన స్వాగతం



నవతెలంగాణ-కొండపాక

రెండు దశాబ్దాల పాటు భారత సైన్యంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన భారత సైనికునికి అంకిరెడ్డిపల్లి గ్రామస్తులు వినమ్రంగా స్వాగతం పలికారు. అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల అశోక్ గౌడ్ భారత సైన్యంలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించి ఇటీవల పదవి విరమణ తీసుకున్నారు. భార్యా పిల్లలతో కలిసి స్వగ్రామానికి వచ్చిన సైనికునికి గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మంగళ హారతులతో స్వాగతం పలికి ఊరేగింపుగా ఇంటికి తీసుకువచ్చారు. 2005 మార్చిలో ఉద్యోగం పొందిన అశోక్ సుదీర్ఘ కాలం పాటు భారత సైన్యంలో వివిధ హెూదాలలో విధులు నిర్వర్తించారు. అతని సేవలకు భారత ప్రభుత్వం పలు అవార్డులు సైతం అందజేసింది. 31 డిసెంబర్ 2023న పదవీ విరమణ చేసి సొంత ఊరికి చేరుకున్నాడు. స్థానికుల ఆదరాభిమానాలకు అశోక్ గౌడ్ ముగ్దుడై ఆనంద భాష్పాలు రాల్చారు. భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తానని అశోక్ కంటతడి పెట్టారు. సన్మానించిన వారిలో నర్సింలు, రమేష్, బాలరాజు, నవీన్, సంతోష్, శివ, రవి, యాదగిరి, వెంకట్, శేఖర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరోరోజు గురువారం నంగునూరు మండలంలోని రాంపూర్, నర్మెట, వెంకటాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధ్యక్షత వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై మాట్లాడారు. నర్మెట గ్రామంలో మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి హాజరై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో నంగునూరు మండల స్పెషలాఫీసర్ కె.రాంగోపాల్ రెడ్డి ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అనిల్ కుమార్ , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్ నిరసనకు దిగివచ్చిన ప్రభుత్వం

- ప్రజాపాలన బ్యానర్‌పై గజ్వేల్ ఎమ్మెల్యే ఫొటో



నవతెలంగాణ- గజ్వేల్

తమ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో గజ్వేల్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో ఎందుకు పెట్టలేదని సర్పంచ్ వంటేరు విజయవర్ధన్‌రెడ్డి రెండు రోజుల క్రితం గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలనను అడ్డుకున్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే ఫొటో లేకుండా నియోజకవర్గంలో ప్రజాపాలన ఎలా నిర్వహిస్తారని అధికారులు నిలదీశారు. దీంతో అధికారులు స్పందించి గజ్వేల్ ఎమ్మెల్యే, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫొటోను ప్రజా పాలన బ్యానర్‌పై ఏర్పాటు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్‌లో నిర్వహించిన ప్రజా పాలన బ్యానర్‌పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటం దర్శనమిచ్చింది.



బురుగు పల్లి సర్పంచి విజయ వర్ధన్ రెడ్డి ఒకరు మాత్రమే నియోజకవర్గంలో ప్రజా పాలన బ్యా నర్‌పై కేసీఆర్ ఫొటో లేదని నిరసన వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో ముఖ్యమైన నాయకుడు ఉన్నప్పటికీ ఎక్కడా ప్రశ్నించలేకపోయారు. జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్న ప్రశ్నించలేకపోయారు. ఈ విషయంలో బూరుగుపల్లి సర్పంచ్ విజయ వర్ధన్ రెడ్డి స్పందించడంతో ఉన్నతాధికారులు దిగివచ్చారు. నియోజకవర్గంలోని 175 గ్రామపంచాయతీలు ఉండగా డిసెంబర్ చివర వారంలో ప్రారంభమై ఈనెల 6న ముగుస్తున్న తరుణంలో ప్రజా పాలన బ్యానర్ పై కేసీఆర్ ఫొటో దర్శనమిచ్చింది.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల



సమస్యలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 140 మంది షుగర్, బీపీ, టెస్టులు చేయించుకున్నారని చంద్రశేఖర్ గుప్త తెలిపారు. ఆపరేషన్ అవసరమున్న 32 మందిని ఆసుపత్రికి రెఫర్ చేశారన్నారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు.

ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు, తేజశ్రీ, ప్రవీణ్, మానస, నర్స్ మహేశ్వరి, బాబు గౌడ్, శేఖర్, గ్రామస్తులు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా చకిలం రవి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్ధిపేట వాసవీక్లబ్ అధ్యక్షుడిగా చకిలం రవిని స్థానిక వైశ్య భవన్‌లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా పని చేసిన అధ్యక్షుల మాదిరిగానే పని చేస్తానని తెలిపారు. కులమ తాలక తీతంగా నిరుపేదలైన ఆడపిల్లల కోసం పుస్తెమట్టెల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు, రక్తదానం శిబిరాలు, మెడికల్ క్యాంపు తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. గత సంవత్సరం ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అన్నపూర్ణే శ్వరి ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షునిగా, అన్నపూర్ణేశ్వరి యూత్ కార్యదర్శిగా, భరత్ యూత్ అసోసియే షన్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కోర్తివాడ రాజేందర్, ఐపిసిలు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, డిస్టిక్ ఇన్చార్జిలు నవీన్ కుమార్, యాదవ్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, బుర్రుగు వేణుగోపాల్, అల్లాడి వెంకటేశం, వీరేశం, ఇల్లెందుల నాగేందర్, సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుని అభినందించారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14,15,16 వార్డులలో ప్రజాపాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను వారికి అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్ యాదవ్, కౌన్సిలర్స్ సునీత, మున్నా, జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్, మహేష్, నాయకులు రవి గౌడ్, ఇశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చుక్కరెడ్డి, మల్లేష్ గౌడ్, విజయ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, సతీష్, ఎల్లయ్య, క్రిష్ణ, సురేష్ పాల్గొన్నారు.

చివరి దశకు వచ్చిన ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-గజ్వేల్

జిల్లాలో వానాకాలం సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే రెండు వందలకు పైగా కేంద్రాలను మూసివేశారు. ప్రభుత్వ మద్దతు ధరకంటే ప్రైవేటు వ్యాపారులతో అధిక ధర అందడంతో చాలా మంది రైతులు ప్రైవేటు వ్యాపారులవైపే మొగ్గు చూపారని, గత సంవత్సరం కంటే ఈ సారి కొనుగోళ్లు తగ్గిందని అధికారులు చెబుతున్నారు. ఈ సారి వానాకాలంలో జిల్లాలో 1.32 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఇందులో అధిక శాతం సన్నరకం పండించారు. ఈ సీజన్లో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 417 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో ఐకేపీ 211, మెప్మా 6, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 200 కేంద్రా లున్నాయి. ఇప్పటి దాక దాదాపు 10వేల మంది రైతుల నుంచి రూ.650 కోట్ల విలువ చేసే 2 35 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఏగ్రేడు ధాన్యానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2.183 ప్రకటించింది. ప్రైవేటు వ్యాపారులు రూ.100 వరకు అధిక ధర ఉండడంతో కొందరు ప్రైవేటు వ్యాపారులకే విక్రయించారు.



పంట చేతికొచ్చే సందర్భంలో ఆకాల వర్షం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు సంవత్సరాల్లో కొనుగోలులు టన్నుల్లో ఈ విధంగా ఉన్నాయి. 2020-21లో 2,24,905 టన్నుల్లో కొనుగోలు చేయగా వాటి విలువ రూ 424.20 కోట్లు ఉండగా, 2021-22లో 3,99,314 టన్నుల్లో కొనుగోలు చేయగా వాటి విలువ రూ 782,62 ఉంది. అదేవిధంగా 2022-23లో 3,62,193. టన్నుల్లో కొనుగోలు చేయగా వాటి విలువ రూ 746.11 కోట్లలో ఉన్నాయి. పెరిగినా సాగు ఖర్చులు భారంగా మారాయని రైతులు వాపోతున్నారు. సాధారణంగా పొడి నేలపై వరి కోతకు ఎకరానికి రూ.8వేల వరకు ఖర్చుకాగా వర్షాల కారణంగా వరి చేలలోకి నీరు చేరి నేలంతా తడిగా మారిపో వడంతో బెల్టు యంత్రంతో కోతలు సాగించారు. దీనిలో ఒక ఎకరం వరి కోతకు రూ. 8వేల వరకు ఖర్చు అయిందని చెబుతున్నారు. ఈ ఖర్చులతోపాటు పొలం దున్నటం, నాట్లు, కలుపుతీత తదితల పనులకు ఖర్చులు పెరిగిపోవడంతో ఎకరాకు రూ. 40 వేల పెట్టుబడి ఖర్చు అయిందని పేర్కొంటున్నారు. భారీ వర్షాలు, వరదలు దోమ పోటు కారణంగా చాలా చోట్ల వరి పంటు దెబ్బతింది. ఎకరానికి 30 క్వింటాళ్లకు పైగా దిగడ బడి రావాల్సి ఉండగా ప్రస్తుతం 21 క్వింటా వచ్చిందని చెబుతున్నారు. దొడ్డురకం సర్కారు కేంద్రాల్లో విక్రయించి, సన్నరకం ప్రైవేటు వ్యాపా రులకు విక్రయించి కొంత మేర ఇంటి అవసరాలకు వినియోగిస్తున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

గ్రామంలో ఇటీవల సిరిసిల్ల లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 4 వార్డు కు చెందిన సదాల కరుణాకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ. 2000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ బింగి మల్లేష్, వార్డు సభ్యుడు దాచారం బాల నరసయ్య, కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య, రాగుల కర్ణాకర్ , మంద సాయిలు, శివాజీ యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

క్రీడలకు పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

పటన్ చెరు నియోజకవర్గంలో క్రీడలకు పెద్దపీట వేయడంతో పాటు క్రీడాకారుల కోసం మౌలిక వసతులు కల్పిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన నిరంజన్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం మొదటి రోజు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులోనూ నిర్వహించాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక వ్యాయామం లభిస్తుందని తెలిపారు. 7 కోట్ల 50 లక్షల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, శ్రీధర్ చారి, హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన ఆవుల రాజురెడ్డి



నవ తెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర సర్పంచ్ వీరస్వామి గౌడ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గురువారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల కాలుకు తీవ్ర గాయం అవడంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వీరస్వామి గౌడ్‌ను పరామర్శించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఆయనకు భగవంతుడు మనోధైర్యాన్ని నింపాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుముల సువాసిని కిషన్ రెడ్డి, శేష సాయి రెడ్డి (బబ్లు) కరుణాకర్ రెడ్డి, పిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హకీమ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు కొన్యాల వెంకటేశం, చార్ల లక్ష్మి మనయ్య, నాయకులు అల్తాఫ్ ,గోపాల్, పేంటేష్, పెంటయ్య, సత్యం, వల్లి గారి సాయికుమార్, ఇస్మాయిల్ ,ఆసిఫ్, కృష్ణ తదితరులు వీరస్వామి గౌడ్ను పరామర్శించి ఓదార్చారు.

నెల రోజులలోపే ఆరు గ్యారంటీల అమలు



నవతెలంగాణ-నంగునూరు

నెల రోజుల లోపే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టనుందని ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఎనగందుల నితిన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల లోపే కార్యరూపం దాల్చడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, ఎనగందుల యాదగిరి, అశోక్ కుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

అంధుల అక్షర ప్రదాత లూయిూ బ్రెయిలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'అంధుల అక్షర ప్రదాత' లూయిూ బ్రెయిలీ జయంతిని గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సి.హెచ్.సంధ్యారాణి లూయిూ బ్రెయిలీ విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. జిల్లా అందుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కే. మహేష్, యల్ శివకుమార్, జె. ఆంజనేయులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దత్తానంద్ తల్లి మాణమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మామిడిపల్లి గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ నాయ కులు మాజీమ్ మియా ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మొరటుగా గ్రామంలో ఓ శుభకార్యంలో పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ ,మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ సిద్ధన్న పాటిల్ , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బసవరాజ్ పాటిల్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, వరం వైస్ చైర్మన్ తుకారం, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిశంకర్, సర్పంచులు విట్టల్ రెడ్డి, కిష్టారెడ్డి, ప్రవీణ్,అడివయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, హనుమంతు, మల్లేశం, హసన్ పటేల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవ తెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధి లోని పారిశ్రామిక పంచాయతీ ప్రాంతమైన ఖాజీప ల్లిలో 181 సర్వేనె ంబర్ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తహసీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు కూల్చివేసి నట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. కూల్చివేతల కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ నిర్మాణదారులను హెచ్చరించినట్లు తెలిపారు. ఖాజిపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఆంజనేయులు ప్లాట్స్ చేసి అమ్ముతున్నట్లు స్థానికులు తెలిపారని ఆర్ఐ జయ ప్రకాష్ చెప్పారు. అక్రమ కట్టడాలకు కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవ న్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



నవతెలంగాణ- అమీన్ పూర్

నాణ్యమైన మెరుగైన సేవలు అందించే విధంగా ముత్తూట్ ఫిన్ కార్ప్ నూతన కార్యాలయం పని చేయాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫిన్ కార్ప్ నూతన కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్న అమీన్పూర్ మున్సిపాలిటీలో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రీజినల్ మేనేజర్ రాజ్ కుమార్, సిబ్బంది చైర్మన్ పాండురంగారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు యూనిస్,స్థానిక టిఆర్ఎస్ నాయకులు రీజినల్ మేనేజర్ రాజకుమార్, ముత్తూట్ ఫిన్ కార్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళి



నవతెలంగాణ-కల్హేర్

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎస్.యాకోబు తండ్రి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి పాపయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న బాచేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్, మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులు గౌడ సంఘం జాతీయ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి సాయిబాబాగౌడ్, రాపర్తి గ్రామ సర్పంచ్ ఎం.శ్రావణ్ కుమార్‌తో కలిసి పాపయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. మీరాన్‌పేట గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి రవిను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వార్డ్ సభ్యులు నాందేవ్, రాపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య, గ్రామ ఉపసర్పంచ్ తనయులు రాజు, మాజీ వార్డు మెంబర్ మైనారిటీ రాష్ట్ర నాయకులు ఎండి ఇస్మాయిల్ పటేల్, ముప్పిడి సాయిలు, కుమ్మరి లక్ష్మయ్య, కుమ్మరి విట్టల్, నీరుడి ఇమ్మయ్య, వార్డు మెంబర్ ఎస్పాల్, కురుమ అంజయ్య, ప్రముఖ రిపోర్టర్ ప్రవీణ్, గ్రామస్తులు ఇసాక్,యోహాన్, నర్సింలు, కుటుంబ సభ్యులు కిషన్, రవి, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాకోబు పాల్గొన్నారు,

మహమ్మద్ సిద్దిక్‌ను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని టీఎన్జీ ఓస్ భవనంలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎన్వీ న్యూస్ మహమ్మద్ సిద్దిఖ్‌ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి.జావిద్ అలీ, కార్యదర్శి రవి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కష్టసుఖాలను అధిగమించి టి యూడబ్ల్యూజే, ఐజేయు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్లు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ హాష్మి, రాష్ట్ర కార్యదర్శి నిర్మల రాజ్ కుమారి, జాయింట్ సెక్రటరీ షకీల్, జర్నలిస్టులు మహమ్మద్ మసూద్ ఇంతియాజ్ ఖాన్, శేఖర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల పొట్టకొట్టే చర్యలు వద్దు

నవతెలంగాణ- గజ్వేల్



మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఆధార్‌తో ఉపాధి హామీ వేతనం చెల్లింపులు తప్పనిసరి చేయడంతో కూలీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆధార్ ఆధారిత(ఏబీపీఎస్) విధానంలో జరగనున్నాయన్నారు. గత ఏడాది జనవరి 30 నుంచే ఈ విధానాన్ని తప్పనిసరి చేసినా రాష్ట్ర ప్రభుత్వాలు తమ డాటా బేస్‌ను బలోపేతం చేసుకొనేందుకు అయిదుసార్లు పొడిగించినట్లు తెలిపారు. సాంకేతికతను ఆయుధంగా వాడరాదని, ఆధార్ ఆధారిత వేతన చెల్లింపును తప్పనిసరి చేయడం మంచిదికాదన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వినతి

నవ తెలంగాణ- అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 993 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ బీరంగూడ గ్రామస్తులు అమీన్‌పూర్ తహసీల్దార్ గౌరీ వత్సలకు వినతిపత్రం అందజేశారు. బీరంగూడ శివాలయం దగ్గరలో పెద్ద ఎత్తున కొందరు కబ్జాదారులు ఇష్టారాజ్యాంగా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని గతంలో గ్రామస్తులందరు వినతిపత్రం సమర్పించినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు. కౌన్సిలర్ ఎడ్ల రమేష్ నాయకులు లింగం గౌడ్, శ్రీనివాస్,జనార్దన్ పలువురు బీరంగూడ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం, గాగీల్లపూర్ గ్రామాలకు చెందిన వాసంపల్లి అశోక్ రెడ్డి, పులి మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,నాయకులు మంకాల ప్రవీన్,శెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వట్‌పల్లికి మంత్రి రాక

నవతెలంగాణ వట్పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో శుక్రవారం జరగనున్న ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొంటారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలిపారు. ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి దరఖాసులను గ్రామసభల ద్వారా అధికారులు స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగానే మంత్రి ప్రజా పాలనలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

ప్రజా పాలనను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 43 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి గురువారం పరిశీలించారు. 28 నుంచి నేటి వరకు 46,330 దరఖాస్తులు వార్డులోని ప్రజలకు పంపిణీ చేశారు. 27,803 దరఖాస్తులు స్వీకరించినట్లు అడిషనల్ కలెక్టర్‌కు అధికారులు తెలిపారు. ప్రజలు ప్రజాపాల నను సద్వినియోగం



చేసుకోవాలని కోరారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు సంగమేశ్వర మందిరం వద్ద ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఉదయం ఉంటుందని వార్డు సభ్యులు ప్రవీణ్‌యాదవ్ తెలిపారు. వార్డు ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెయింట్ మేరీస్ హైస్కూల్లో రోబోటిక్ వర్క్‌షాప్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించేందుకు రోబోటిక్ వర్క్ షాప్ ఎంతగానో దోహదపడుతుందని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. గురువారం సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్ ప్రజ్ఞాపూర్ పాఠశాలలో హైదరాబాద్‌లోని ప్రొటెండ్ కంపెనీ ఆధ్వర్యంలో రోబోటిక్ వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్నారెడ్డి మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థులకు వివిధ రకాల రోబోలను తయారుచేసి, అవి పని చేసే విధానాన్ని తెలియజేశారు. వారు తయారు చేసిన విండ్ మిల్ రోబో, ఫ్లాగ్ హొసిటింగ్ రోబో విద్యార్థులను ఉపాధ్యాయులను ఎంతగానో ఆకర్షించాయన్నారు. ఇలాంటి ప్రయోగాల ద్వారా విద్యార్థుల మేధస్సు పెరుగుతుందన్నారు. వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రయోగశాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కాటారాయప్ప, విజయ పాల్ రెడ్డి, ప్రొటేండ్ కంపెనీ



ప్రతినిధులు రజని, యజ్ఞశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన హెల్పింగ్ హ్యాండ్ ప్రతినిధులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతిని గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ తమ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించామని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు అఖిల్, గణేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.